# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 03 ఆగష్టు 2025




## కురబలకోటలో 5454రైతులకు రూ.38కోట్లు అన్నదాతసుఖీభవ

**కురబలకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

కురబలకోట మంటలంలో 5454మంది రైతులకు రూ.38,178కోట్లు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో జమచేసినట్లు మండల వ్యవసాయఅధికారి అజిత తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్నదాతలకు ఆసరాగా తొలివిడతగా అన్నదాతసుఖీభవ, పిఎం కిసాన్ కింద మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో శనివారం అంగళ్ళులోని రైతు సేవా కేంద్రంలో సిఎం లైవ్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఆర్‌బికే సిబ్బంది, గ్రామ సెక్రటరీలు రైతులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారుల అభివృద్ధికి నిధులు

### గువ్వల చెరువు ఘాట్ రోడ్డుకు త్వరగా సొరంగ మార్గం
### జాతీయ రహదారిగా రాయచోటి - రాజంపేట - కదిరి
### కేంద్రమంత్రి నితిన్ గట్కరీకి మంత్రి మండిపల్లి వినతి



మంత్రి రాంప్రసాద్ రెడ్డి మెమొరాండం పరిశీలిస్తున్న కేంద్రమంత్రి నితిన్ ఘట్కరీ

**రాజంపేట, ఆగస్టు2 ప్రభాతవార్త**

ఉమ్మడి కడప ,చిత్తూరు ,అనంతపురం జిల్లాల పరిధిలో జాతీయ రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, ప్రాధాన్యత పనులకు త్వరగా నిధులు కేటాయించే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి శనివారం తిరుపతి పర్యటనకు వచ్చిన కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ ఘట్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రోడ్ల అభివృద్ధికి సంబంధించి నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేశారు. గువ్వల చెరువు ఘాట్ రోడ్ లోని సొరంగ మార్గం పనులకు వీలైన త్వరగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 135 కిలోమీటర్ల దూరం ఉన్న రాయచోటి - రాజంపేట - కదిరి రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ రహదారిపై వాహనాల సంఖ్య 13,236 పిసియూ లకు మించి ఎంతో అధికంగా ఉందని,కర్నూలు నుండి కడప వరకు (0/0 కిమీ నుండి 189/100 కిమీ వరకు) ఈ రహదారిని జాతీయ రహదారి ప్రాధికార సంస్థ ద్వారా 4 లైన్లుగా అభివృద్ధి చేయబడింది. గువ్వలచెరువు ఘాట్ ప్రాంత అభివృద్ధి కోసం 211/500 కిమీ నుండి 217/200 కిమీ వరకు 4 లైన్ల సొరంగ మార్గాన్ని కేంద్ర రోడ్లు, రవాణా రహదారి మంత్రిత్వ శాఖ 2025, 26 వార్షిక ప్రణాళికలో కడప నుండి చిత్తూరు వరకు ఉన్న 2 లైన్ రహదారిని 4 లైన్లుగా అభివృద్ధి చేయుటకు కూడా ఆమోదం లభించినట్లు తెలిపారు.మాసాపేట సర్కిల్ నుండి గోల్లపల్లి సర్కిల్ వరకు (కిమీ 0/0 నుండి 1/500) మిగిలిన రహదారి భాగం రాయచోటి పట్టణ పరిధిలో ఉండటంతో ఈ పని పై ప్రస్తుత పనుల పరిధిలోకి తీసుకురాలేదని ఈ రోడ్డు అభివృద్ధి పనులకు ఒక్కసారి అభివృద్ధి చేసేందుకు ఐదు కోట్ల నిధులు మంజూరుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కోనంపేట గాలివీడు రహదారి విస్తరణ మరియు బలోపేతం (కిమీ0/660 నుండి 26/800 వరకు,చిన్న మండ్యం కలిబండ రహదారి విస్తరణ మరియు బలోపేతం (కిమీ 1/0 నుండి 10/600 వరకు,పందిల్లపల్లి మార్గంగా ఆర్వీ రోడ్ నుండి కేజీ రోడ్ వరకు విస్తరణ మరియు బలోపేతం (కిమీ 0/0 నుండి 15/960 వరకు అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

# అడవిలో స్మగ్లర్లు...

### ముమ్మరంగా కూంబింగ్
### పారిపోతున్న స్మగ్లర్లు
### దశాబ్దాలుగా ఆగని ఎర్రచందనం నరికివేత
### అడవిలో తగ్గుతున్న పచ్చదనం
### ఎర్రచందనం అక్రమ రవాణా ఆగేదెప్పుడు?



అడవిలో స్మగ్లర్లు వదిలేసిన బ్యాగుల వద్ద అటవీ అధికారులు

**అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎర్రచందన వృక్ష సంపదకు అన్నమయ్య జిల్లా నిలయంగా ఉంది. అయితే దశాబ్దాలుగా జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం వృక్ష సంపదను దోచుకుంటున్న స్మగ్లర్లు తగ్గడం లేదు. పీడీ యాక్టులు, కఠినంగా అటవీ చట్టాలు ఉన్నప్పటికీ స్మగ్లర్లు ఎర్రచందనం నరికివేతను ఆపడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అటవీ శాఖలో కొంతమంది అధికారుల అవినీతి కారణమన్నది కాదనలేని సత్యం. ఇందుకు తోడు ఆధునిక ఆయుధ సామాగ్రి, తగినంత సిబ్బంది అటవీ శాఖలో లేకపోవడం కూడా ఒక కారణం. ఎర్రచందనం అక్రమ రవాణా తో చాలా మంది స్మగ్లర్లు కోట్లకు పడగలెత్తినట్లు సమాచారం. ఎర్రచందనం వృక్ష సంపదను కాపాడేందుకు అడవిలో తరచూ కూంబింగ్లు నిర్వహిస్తున్నప్పటికీ ఉపయోగం లేదు. కూంబింగ్ సమయంలో అధికారులను చూసి స్మగ్లర్లు, కూలీలు పారిపోవడమో లేకుంటే దాడులు చేయడమో జరుగుతూ వస్తుంది. ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా ఉన్నప్పటికీ దశాబ్దాలుగా పరిశీలన చేస్తే స్థానికంగా చాలామార్లు రాజకీయ అండదండలతోనే ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతూ వస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. అడవిలో ఎర్రచందనం వృక్షాలను నరికి వేస్తున్నా దశాబ్దాలుగా అదుపు కాలేదంటే ఇందుకు ప్రభుత్వం, అటవీ శాఖ, ఇతర అధికార త్రయం సిగ్గుపడాల్సిన అంశం. ఎందుకంటే అడవిలో ఎర్రచందనం వృక్షాలను నరికి, దుంగలుగా తయారుచేసి, వాటిని హైవేల మీదుగానే అక్రమంగా రవాణా చేయక తప్పదు. అలాంటప్పుడు హైవేలపైన ఈ అక్రమ రవాణాను అదుపు చేయలేకపోవడం వెనుక కారణాలు ఏ విధంగా చూసినా అధికారుల అవినీతే అన్నది సుస్పష్టం. హైవేలపైన అటవీ చెక్ పోస్టులతో పాటు, పోలీస్, రవాణాశాఖ అధికారులు తనిఖీలు అధికంగానే ఉంటాయి. అయినా దశాబ్దాలుగా ఎర్రచందనం అక్రమ రవాణా ఆగడం లేదు. తాజాగా రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి , సానిపాయి అటవీ ప్రాంతంలోని ముడుంపాడు వీటిలో స్థానిక అటవీ రేంజ్ అధికారి వై చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ముడుంపాడు సుబ్బయ్య కుంట ప్రదేశంలో ఎర్రచందనం నరికి వేస్తున్నట్లు సమాచారమండటంతో స్మగ్లర్లను పట్టుకునేందుకు స్థానిక అటవీ అధికారులు అడవిలోకి కూంబింగ్కు వెళ్లారు. ఎర్రచందన వృక్షాలను నరుకుతున్న స్మగ్లర్లు, తమిళ కూలీలు అటవీ అధికారులను చూసి వారి వద్ద ఉన్న బ్యాగులను వదిలేసి పారిపోవడం జరిగింది. దీంటో చుట్టూ పక్కల కూంబింగ్ నిర్వహిస్తూ స్మగ్లర్ల కోసం, ఎర్రచందనం దొంగల కోసం అటవీ అధికారులు ఎంత వెతికినా చుట్టుపక్కల అడవి ప్రాంతంలో మరియు మామిడి తోటలో స్మగ్లర్లు గాని, ఎర్రచందనం దుంగలు కానీ దొరకలేదు. అయితే స్మగ్లర్లు వదిలేసి వెళ్లిన మూడు బ్యాగులు అటవీ అధికారులకు దొరికాయి తప్ప ఎర్రచందనం దుంగలు ఆచూకీ దొరకలేదు. అయినప్పటికీ ఇదే ప్రాంతంలో అటవీ సిబ్బంది రెండు రోజులపాటు ముమ్మరంగా కూంబింగ్ నిర్వహించింది. అయినా ఫలితం లేదు. అంటే స్మగ్లర్లు తమ ఆచూకీ తెలియకుండా ఎంత జాగ్రత్తలు తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎర్రచందనం నడుపుతున్న సమాచారం తెలిసినా అడవిలోకి వెళ్లి కూడా స్మగ్లర్లను, కూలీలను పట్టుకోలేకపోవడం ఓ రకంగా సరైన జాగ్రత్తలు, తగినంత సిబ్బందితో పకడ్బందీగా ఆకస్మికంగా దాడులు చేయకపోవడం వల్లే స్మగ్లర్లు, కూలీలు పారిపోవడానికి కారణంగా భావించవచ్చు. ఎంతో విలువైన అటవీ సంపదను కాపాడేందుకు సరైన శిక్షణతో కూడి, ఆధునిక ఆయుధ సామాగ్రితో సిబ్బందిని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంది. లేకుంటే అప్పటివరకు ఎర్రచందనం అక్రమ రవాణా ఆగేలా లేదు. ప్రస్తుతం చాలా మార్లు ప్రొటెక్షన్ వాచర్లు, ఇతర అటవీ అధికారులు స్మగ్లర్లను, కూలీలను పట్టుకునేందుకు కూంబింగ్ నిర్వహిస్తుంటారు. ఒకో మారు పోలీసు ఉన్నతాధికారులు, అటవీ శాఖ ఉన్నతాధికారులు కూడా ఇందులో పాల్గొంటుంటారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సరైన శిక్షణతో కూడిన సిబ్బందితో, ఆధునిక యంత్ర ఆయుధ సామాగ్రితో ఎర్రచందనం అక్రమ రవాణా అదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే హైవేలపైన చెక్ పోస్టుల వద్ద పటిష్టంగా, అవినీతి లేకుండా సరైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది.

## విద్యుత్తు కార్మికులకు న్యాయం చేయాలి



**జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

గత వైసీపీ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసిందని కూటమి ప్రభుత్వమైనా విద్యుత్తు కార్మికులకు న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, సీఐటీయూ మండల కార్యదర్శి విజయ్‌లు డిమాండ్ చేశారు. శనివారం జమ్మలమడుగు 132 కేవీ సబ్ స్టేషన్ నందు విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఆగస్టు 7న విజయవాడలో విద్యుత్తు సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గోడ పత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం లాగే కార్మికులకు రూ.కోటి ఇన్సూరెన్స్ చేయాలన్నారు. గత 20, 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు అందరినీ రెగ్యులర్ చేయాలని 2022 పీఆర్‌సీ అరియర్స్‌ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికీ పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్‌లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైనా, ప్రమాదం గురైనా ఉచితంగా అన్‌లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని అలాగే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. 7న చలో విద్యుత్తు సౌధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్తు కార్మికులకు అన్యాయం చేసిందని ఇప్పుడున్న ప్రభుత్వమైనా విద్యుత్తు కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోతున్నామన్నారు. ఈ గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సబ్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మినారాయణ, విద్యుత్తు కార్మికులు ఓబులేసు, శ్రీనాథ్‌రెడ్డి, దస్తగిరి, రమణ, రాము, రామాంజనేయులు, లక్ష్మినారాయణ, నాయక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ పంటల సాగుకు ప్రాధాన్యత ఇచ్చేలా రైతుల ఆలోచన మారాలి

**ప్రొద్దుటూరు ఆగస్టు 2 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు నియోజకవర్గం లో వరి పంటలే కాకుండా దానికన్నా అధికంగా ఆదాయం వచ్చే హార్టికల్చర్ పంటల సాగుకు ప్రాధాన్యత ఇచ్చేలా రైతుల ఆలోచన మారాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు శనివారం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం స్థాయిలో స్థానిక చెన్నమరాజు పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం లో మొత్తం పదివేల326 మంది రైతులకు ఏడు కోట్ల 10 లక్షల రూపాయల నిధులకు సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి తో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పంట సహాయం కింద సంవత్సరానికి 20వేల రూపాయలు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా అందించడం శుభ పరిణామం ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 14 వేలు కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలు ఈ పథకం ద్వారా రైతుకు పంట సహాయం మూడు విడతలుగా అందిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,94,47 మంది రైతులకు ఈ పథకం ద్వారా సుమారు 97 కోట్లు రూపాయలు లబ్ధి చేకూరుతుందన్నారు. అలాగే పిఎం కిసాన్ కింద 35 కోట్లు మంజూరు అవుతున్నాయన్నారు. ఈ పథకం ద్వారా చేకూరే లబ్ధి నగదు రూపంలో చేయడం అభినందనీయమన్నారు అలాగే వస్తురూపమైన పలు రకాలుగా రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందిస్తున్నాయని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఈ సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పంట దిగుబడిని పెంచుకునే ఆలోచన చేయాలన్నారు ముఖ్యంగా ఈ ప్రాంతంలో వరి పంట సాగు చేస్తున్నారని వరి పంటలో వచ్చే దిగుబడి గరిష్టం 30 నుండి 40 వేల వరకు ఉంటుందని అదే హార్టికల్చర్ కు సంబంధించిన పంటలు సాగు చేస్తే ఎకరాకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు అందుకే రైతులు హార్టికల్చర్ పంటల సాగుకు ప్రాధాన్యతనిచ్చి అధిక ఆదాయం పొందేలా ఆలోచన మార్చుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం డ్రిప్పు ఇరిగేషన్ ద్వారా హార్టికల్చర్ పంటలకు ఎన్నో రకాలుగా సహాయం అందిస్తుందన్నారు ఏ రైతైనా మక్కువ చూపించి స్థానిక అగ్రికల్చర్ ప్రతినిధికి తెలిపితే తక్షణమే వారు హార్టికల్చర్ పంటల సాగుకు అన్ని రకాలుగా మీకు తోడుగా ఉంటారన్నారు. హార్టికల్చర్ పంటల సాగు వల్ల మీకు అధిక ఆదాయం రావడంతో మీ కుటుంబాల ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో 500 వర్షపాతం తక్కువగా ఉన్న ఒక చిన్న గ్రామంలో పాలి హౌస్ పెట్టుకొని ఎకరాకు 10 లక్షలు సంపాదిస్తున్నారంటే రైతులు అర్థం చేసుకోవాల్సి అవసరం ఉందన్నారు ఈ ప్రాంత రైతులు కూడా అలాంటి ఆలోచనలతో కొత్త టెక్నాలజీని ఉపయోగించుకుని అధిక దిగుబడులు వచ్చేలా పంటల సాగు కొనసాగించాలని ఆయన సూచించారు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు పంట సహాయం సంవత్సరానికి 20 వేల రూపాయలు అందిస్తుండడం సంతోషకరమన్నారు. ఈ పథకం ద్వారా చేకూరే లబ్ధిని సద్వినియోగం చేసుకొని పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని ఆకాంక్షించారు అలాగే రైతులు ఆలోచనలు మార్చుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సూచించే హార్టికల్చర్ పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి కుటుంబాల ఆర్థిక అభివృద్ధిని సాధించాలని తెలిపారు. స్థానిక చెన్నమ్మ రాజు పల్లె టిడిపి నాయకులు రాజు వారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తమ గ్రామం అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని గతంలో చంద్రబాబు పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆశీస్సులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి ఏడి అనిత ఎమ్మార్వో గంగయ్య ఏవో వరహరి కొత్తపల్లి సర్పంచ్ మునిరెడ్డి శివచంద్రారెడ్డి లింగాపురం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సిద్ధారెడ్డి నాగమణి రెడ్డి సర్పంచ్ రాజువారి ఆది లక్ష్మమ్మ మరియు వ్యవసాయ అధికారులు రైతులు గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



## రైతును రాజును చెయ్యడమే కేంద్ర,రాష్ట్రాల లక్ష్యం

### అన్నదాత సుఖీభవతో వ్యవసాయానికి చేయూత : టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

**రాజంపేట, ఆగస్టు2 ప్రభాతవార్త**

రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,రైతును రాజు ను చెయ్యడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమట్టి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం తాళ్ళపాక లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమం పథకం ద్వారా విధులు జమ చేసే కార్యక్రమాన్ని ఆయన రాష్ట్ర ఖాదీ కార్పొరేషన్ ఛైర్మన్ కేకే చౌదరి,రాజంపేట పార్టీ అబ్జర్వర్ భీమిలినేని చిట్టిబాబుతో కలిసి కేక్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంతో వ్యవసాయానికి సాయం అందుతుందని పేర్కొన్నారు. దేశానికి పట్టెడన్నం పెట్టే రైతుకు సాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు అండగా నిలవాలని ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పథకం పిఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు చొప్పున మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రెండు వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 5000 రూపాయలు కలిపి సూపర్ సిక్స్ హామీ మేరకు నేడు రైతులకు ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.రైతు బాగున్నప్పుడే దేశం బాగుంటుందని, అందుకే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వచ్చే సాయం ఉపయోగించుకుని ప్రతి రైతు పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెట్టాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే సబ్సిడీలో రైతులకు ఎరువులను,వ్యవసాయ సామాగ్రినీ అందిస్తుందని,రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వం కేంద్రం ఇచ్చే 6000 తో కలిపి 13 వేల500 రూపాయలు మాత్రమే ఇచ్చేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్, టిడిపి సీనియర్ నాయకులు శరత్ కుమార్ రాజు,రూరల్ టిడిపి అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య నాయుడు,గ్రామ అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య రాజు, యూనిట్ ఇంచార్జ్ రామ గోవిందరాజు ,తెలుగు యువత పార్లమెంటు అధికార ప్రతినిధి పాండురాజు, సుబ్రహ్మణ్యం నాయుడు, పసుపులేటి సుబ్రహ్మణ్యం,జువ్వాజి మోహన్, నారాయణ, వంశి, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, జయసింహరాజు, రాజంపేట టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు. నాగేశ్వర రాజు టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలీ శివకుమార్, శంకర్ రాజు, యువ నాయకులు తేజాల ఆనంద్, పరశురాం నాయుడు, రాజంపేట మండల తాసిల్దార్ మీరు మున్ని, వివిధ శాఖల మండల ప్రభుత్వ అధికారులు, అగ్రికల్చర్, సచివాలయ అధికారులు రైతులు , మహిళలు పాల్గొన్నారు.





అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు... రాజంపేట నియోజకవర్గం మంజూరైన చెక్కుతో జగన్ రాజు, వ్యవసాయ శాఖ అధికారులు




## విశ్వంలో క్లౌడ్ టెక్నాలజీపై బూట్‌క్యాంపు




కురబలకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :

విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఐబిఎం స్కిల్‌బిల్డ్ మరియు ఎడ్యునెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు బూట్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐబిఎం స్కిల్ బిల్డ్ క్లౌడ్ ఎక్స్‌పర్ట్ నరేంద్ర ఏలూరి విద్యార్థులకు విలువైన ప్రాక్టికల్ నైపుణ్యాల గురించి వివరించారు. ప్రస్తుత తరుణంలో ఏఐఎంఎల్ క్లౌడ్ టెక్నాలజీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని విద్యార్థులు వాటిపై అవగాహన పెంపొంది భవిష్యత్తు రంగాలలో అవకాశాలను పొందాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి క్యాంపులను అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. కళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ క్యాంపుల ద్వారా విద్యార్థులుక్లౌడ్ కంప్యూటర్ వంటి రంగాల ప్రాధాన్యతపై అవగాహన పెంపొంది భవిష్యత్తులో ఉపాధి అవకాశాలకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సిఎస్‌ఇ హెచ్ఓడి అంజనకుమార్, బి.జోష్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి.విశ్వనాథ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ

### మహిళ మృతి 5మందికి గాయాలు

రాజంపేట, ఆగస్టు2 ప్రభాతవార్త

మండల పరిధిలోని బోయినపల్లి సమీపంలో జాతీయ రహదారిపై శనివారం లారీ ఆటో ఢీ కొన్న సంఘటనలో ఒక మహిళ మృతి చెందగా, అయిదు మందికి తీవ్ర గాయలయ్యాయి. సౌమ్యనాథ స్వామిని దర్శించుకుని నందలూరు నుండి రాజంపేట కు వస్తున్న ఆటోను తిరుపతి నుంచి కడప వైపు వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదం లో రాంనగర్ కు చెందిన నాగారం నాగలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, రామ్ నగర్ కు చెందిన నాగారం దివ్య, ఓబుల వారిపల్లి కి చెందిన తోట గగన్, మోనిక, వెంకటరమణ, శేషమాంబాపురం చెందిన సాంబయ్యలకు గాయాలయ్యాయి. ఇదే సమయంలోరాజంపేట నుండి ఆఫీస్ కు వెళ్తున్న ఏఎస్పి. మనోజ్ రామ్నాథ్ హెగ్డే ప్రమాద సంఘటన గమనించి వెంటనే గాయపడ్డ వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. మన్నూరు సీఐ కుళాయిప్ప కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా బర్సీ ప్రార్థనలు

కలికిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త:

కలికిరి మండలం మహల్‌లో శనివారం 8వ సలన బర్సీ సయ్యద్ మహ్మూద్ బాషా బుఖారి సాహెబ్ బర్సీ ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మహల్ మహ్మద్ అలీ, కలికిరి మండల మైనార్టీ అధ్యక్షుడు మున్వర్ అలీ, మహల్ నిజాముద్దీన్, డా.సయ్యద్ జమాలుల్లా బుఖారి, సయ్యద్ రియాజ్ బుఖారి, సయ్యద్ ఫయాజ్ బుఖారి, సయ్యద్ సాదికుల్లా హుసేని, జడ్పీ హైస్కూలు ఉర్దూ ఛైర్మన్ కలికిరి మండల పార్టీ అధ్యక్షుడు నిజాముద్దీన్, కలికిరి మండల ఏఎంసీ ఛైర్మన్ మాలి, కలికిరి మండల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సనావుల్లా, టీడీపీ లీడర్ సూర్య ప్రకాష్, టీడీపీ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ వైజాగ్ బాషా, కలకడ జిలానీ, ఏఎంసీ కలకడ మండల మార్కెట్ డైరెక్టర్ అలీ, ఇర్ఫాన్ బాషా, షబ్బీర్ హుసేన్, ఐటీడీపీ అధ్యక్షుడు మరియు కె.ఆదం షేక్‌ఖాన్, మాజీ సర్పంచ్ పెద్దన్న, కోట వెంకటరమణ, హరి, పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీసీ చంద్రశేఖర్, బాబ్జీ, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్తదానం..

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త:

స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని లైటుపాలెం వీధిలో నివాసం ఉండే అమరావతి, సావిత్రి(72) అనే మహిళలకు రక్తకణాలు తగ్గడంతో ప్రొద్దుటూరు పట్టణంలోని డా.ఇంజా అమర్‌నాథ్‌రెడ్డిని సంప్రదించారు. ఆమెకు బి పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా వారి బంధువుల ప్రొద్దుటూరు పట్టణంలోని ఆధరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణను సంప్రదించారు. ఆయన ప్రొద్దుటూరు పట్టణంలోని సాక్షి దిపత్రిక నందు విలేకరిగా విధులు నిర్వహిస్తున్న టంగుటూరు ఉదయ్‌కుమార్ ద్వారా రక్తదానం చేయించడం జరిగింది. అలాగే ఆధరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ తమ్ముడు బైసాని చంద్ర నారాయణతో రక్తదానం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాతలకు ఆధరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సివిల్, ఏ.ఆర్ కానిస్టేబుల్ మైదుకూరు వాసులు ఎంపిక

మైదుకూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ ఫలితాలలో సివిల్ విభాగంలో మైదుకూరుమున్సిపాలిటీ పరిధిలో కృష్ణాపురం గ్రామంలో సాధారణ రైతు కుటుంబానికి చెందిన భూమి రెడ్డి మునల్ రెడ్డి గారి వెంకట సుమన్ ఎంపికయ్యాడు. సాధారణ కుటుంబం నుండి వ్యవసాయం చేస్తూ చదువుకుంటూ పోలీసుల ఎంపిక అవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని కడప రోడ్డు శ్రీరామ్ నగర్ లో ఉన్న తిమ్మిశెట్టి.వెంకటయ్య, కుమారుడు తిమ్మిశెట్టి. వెంకటేష్,ఏ.ఆర్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు, బంధువులు, ఆనందం వ్యక్తం చేశారు. కడప జిల్లా మైదుకూరు మండలం మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్ కు చెందిన తిమ్మిశెట్టి. వెంకటయ్య, పాడి పశువులతో జీవనాన్ని సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నిత్యం కష్టాన్ని నమ్ముకుని పాలు అమ్ముకుంటూ పిల్లలను చదివించడం తో ఆనందపడేవాడు, కుమారుడు తిమ్మిశెట్టి. వెంకటేష్, కూడా చదువుకుంటూ తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటూ కష్టాల్లో వారికి అండగా ఉంటూ చదువుకున్నాడు, చదువుకున్న తర్వాత అంత ఈజీగా ఉద్యోగం రావలేదు పోరాటమే ఫలితంగా ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు సాగించాడు, కొన్ని నిరాశ మిగిల్చాయి. అయినా పట్టు విడవకుండా ప్రయత్నం చేస్తూ ఉద్యోగం సాధించడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ కుటుంబం నుండి కష్టం చేస్తూ చదువుకుంటూ ఏ.ఆర్ పోలీస్ శాఖలో ఎంపిక అవడం పట్ల శ్రీరామ్ నగర్, వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని వినతి

కడప కార్పొరేషన్, ఆగస్టు 02 ప్రభాతవార్త:

శనివారం కడప నగరంలో పులివెందుల రోడ్డు రియాజ్ థియేటర్ ఎంపీపీ స్కూల్ దగ్గర స్పీడు బ్రేకర్ వేయాలని సూపరిటెండెంట్ ఆర్ అండ్ బీ సర్కిల్ ఈఈ ని బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైఎస్ ఆర్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడుతూ కడప నగరం రియాజ్ థియేటర్ ఎదురుగా పులివెందుల రోడ్డులో స్పీడ్ బ్రేకర్ లేనందున అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయనీ తెలిపారు. పిల్లలు వృద్ధులు ప్రమాదాలు బారిన పడ్డారన్నారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు వేలాది వాహనాలు తిరుగుతున్నాయనీ ఎంపీపీ స్కూల్ విద్యార్థులు, మహిళలు, వృద్ధులు నిత్యం రోడ్డు మీద తిరుగుతుంటారనీ అటు వైపు నుంచి ఇటువైపు రోడ్డు దాటాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రమాదాల బారిన పడకుండా రక్షణ కోసం రియాజ్ థియేటర్ ఎంపీపీ స్కూల్ దగ్గర రోడ్డుపైన స్పీడ్ బ్రేకర్ నిర్మించాలని ఆర్అండ్‌బి అధికారులను కోరారు. ఈ కార్యక్రమములో లక్ష్మయ్య, పి శ్రీను, పెద్దగగులు,ఎం.వెంకటేష్ పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకాన్ని లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే

కలికిరి, ఆగస్టు 2, ప్రభాతవార్త:



రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తూ అన్నదాతకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని రైతు సంక్షేమమే కూటమి పార్టీ లక్ష్యమని, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలికిరి పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, అధికారులకు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు అందించిన పరికరాలను, ప్రకృతి వ్యవసాయం కింద రైతులు పండించిన పంటలు, పలు రకాల కూరగాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం రూ.2వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు మొదటి విడత రూ.7వేలు రైతుల ఖాతాల్లోకి జమ చేయనుందని రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సూచించారు. పీలేరు మండలంలో 6201 మందికి గాను రూ.4.34 కోట్లు, కేవీ పల్లి మండలంలో 8386 మందికి రూ.5.87 కోట్లు, వాల్మీకిపురం మండలంలో 6507 మందికి గాను రూ.4.55 కోట్లు, కలకడ మండలంలో 5787 మందికి రూ.4.05 కోట్లు, గుర్రంకొండ మండలంలో 6545 మందికి రూ.4.58 కోట్లు, కలికిరి మండలంలో 5064 మందికి రూ.3.54 కోట్లు మంజూరు చేయడం జరిగింది. పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 38490 మంది రైతులకు గాను రూ.26.93 కోట్లు రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు ఆయన తెలిపారు. ఇది తొలి విడత మాత్రమేనని ఇంకా రెండు విడతల్లో 13వేలు పడనుందని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం అందజేయనుందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు రైతులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు.

## మూలపల్లి సూపరిపాలన తొలి అడుగు



సిద్ధవటం ఆగస్టు 2 ప్రభాతవార్త

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జగన్మోహన్ రాజు నాయకత్వంలో సూపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం మూలపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ చేపట్టిన ఈ ప్రచారం ప్రజల నుండి విశేష స్పందనను పొందింది.ఈ సందర్భంగా రైతులు అన్నదాత సుఖీభవ డబ్బులు అందుకున్న సందేశాలు చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాల అమలుపై గ్రామస్తులు ప్రభుత్వంపై కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేసారు. గత ఏడాది కాలంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూలపల్లి రాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, సీనియర్ నాయకులు చెంచయ్య నాయుడు, శ్రీనివాసుల యాదవ్, రామ్ ప్రసాద్, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 15 లక్షలతో సిమెంట్ రోడ్లు

దువ్వూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులో 15 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ చంద్రాయుడు, ఏఈ సుబ్రహ్మణ్యం లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా దువ్వూరులోని మెయిన్ రోడ్డు నుండి జిల్లా పరిషత్ హైస్కూల్ వరకు 10 లక్షల రూపాయలతోను అలాగే క్రిస్టియన్ వాడలో చర్చి ఎదురుగా 15వ ఆర్థిక సంఘం నిధులలో 5 లక్షలతో వివిధ వీధుల్లో సిమెంట్ రోడ్లు వేస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్లతో మండల కేంద్రమైన దువ్వూరులో ప్రజలకు మంచి వసతి కలుగుతుందని తెలిపారు.

## బాబూ ష్యూరిటీ - మోసం గ్యారంటీ



జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో శనివారం ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కింద ఇస్తామన్న రూ.20వేలు సంవత్సరం దాటినా దాన్ని గురించి ప్రస్తావనే లేదన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇస్తామని ప్రజలను మోసం చేశారన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి 3 సిలిండర్లు ఇస్తామని సంవత్సరం దాటినా కూడా 3 సిలిండర్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు పార్టీ బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అలాగే పేద కటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అని ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు గమనించాలని వాటిని గుర్తుచేస్తూ వైసీపీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను నాయకుల సమక్షంలో స్కాన్ చేసి చంద్రబాబు చేసిన మోసాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు మేనిఫెస్టో వలన ఈ ఏడాది కాలంలో మరియు రాబోయే సంవత్సరం మీ ఇంటికి ఎంత నష్టం వాటిల్లిందని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 100 క్యూసెక్కుల నీరు విడుదల

బ్రహ్మంగారిమఠం ఆగస్టు 02 ప్రభాతవార్త:



మండలంలోని రైతులు వరి నాటు ఉండటంవల్ల నీళ్లు అవసరమై కొంత మంది రైతులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి రైతులు నీరుకు ఇబ్బందిగా ఉందని వెంటనే వారికి నీళ్లను విడుదల చేయాలని తెలుగంగ ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశించారు. సందర్భంగా శనివారం తెలుగు గంగ ఏ ఈ నాగేశ్వరరావు బ్రహ్మంసాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 100 క్యూసెక్కులు నీరును విడుదల చేశారు. ఈ నీళ్లు నందిపల్లి వరకు చెరువులకు రైతులకు ఉపయోగపడుతుందన్నారు. రైతులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు తెలుగంగ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

బ్రహ్మంగారిమఠం ఆగస్టు 02 ప్రభాతవార్త:



మండలంలోని ముడుమాల, బొగ్గులవారి పల్లి అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు సూపర్వైజర్ ప్రత్యూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు 1 గంటలోపు తల్లి పాలు పట్టాలి, ముర్రుపాలు పట్టడం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. తల్లి బిడ్డ మధ్య మంచి అనుబంధం ఏర్పడుతుంది, అలాగే తల్లికి వచ్చే గర్భశాయ, రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు రావు, 6 నెలలు వరకూ కేవలం తల్లి పాలు మాత్రమే తాపాలి పేర్కొన్నారు. ఈనెల తల్లిపాల వారోత్సవాలు ఈనెల 7 వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలలో జరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం తల్లులు ,గర్భివతులు ఆశ వర్కర్స్,అంగన్వాడీ కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన లైన్ మెన్‌కు సన్మానం

బ్రహ్మంగారిమఠం ఆగస్టు 02 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ లైన్ మెన్ గా పనిచేయుచున్న రమేష్,బదిలీపై ఖాజీపేట విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లడం జరిగింది ఈయన గతంలో రెండు సార్లు ఉత్తమ లైన్మెన్ గా అవార్డు పొందారు. ఆయనకు శనివారం స్థానిక విద్యుత్ అధికారులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఆయన స్థానంలో లైన్మెన్ దశరథరామిరెడ్డి ఇక్కడికి రావడం జరిగింది. ఆయన రాకతో ఆయనను కూడా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఇ రవిశంకర్,లైన్ మెన్ నాగేంద్ర, గ్రేడ్ 2 జెఎల్ఎమ్ మలికె నాగ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మది మహబూబ్ బాషా కు 39 వ ర్యాంక్

పెద్దమండెం ఆగస్టు 2 ప్రభాతవార్త



శనివారం ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది ఇందులో అన్నమయ్య జిల్లా 39వ ర్యాంక్ పెద్దమండము చెందినా కొమ్మది మహబూబ్ భాష ర్యాంక సాధించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన కష్టపడి చదివి ఈ స్థాయిలకు ఎదగడం చాలా ఆనందదాయకమని అన్నారు మహబూబాషా తండ్రి చాంద్ బాషా పాత పుస్తకాల వ్యాపారం చేస్తూ చదివిం చారని అన్నారు. రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కుమారుడికి ఉద్యోగం రావడం తనకు చాలా గర్వంగా ఉందని తండ్రి ఆనందం వ్యక్తం చేశారు మన కష్టానికి ప్రతిఫలంగా కుమారుడు తనకు చేదోడు వాదోడుగా నిలుస్తాడని సంతోషం వ్యక్తం చేశారు

## దేవస్థానచైర్మెన్ పరామర్శించిన ఎమ్మెల్సీ

పులివెందుల, ఆగస్ట్ 2,ప్రభాత వార్త:



పులివెందుల నియోజకవర్గంలోనీ వేముల మండలం నారేపల్లి గ్రామానికి చెందిన మోపురి భైరవేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఓబులరెడ్డి రమణా రెడ్డినీ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పరామర్శించా రు. రమణా రెడ్డి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోవడం తో వారి స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసురా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలి



సమావేశంలో పాల్గొన్న డిఎస్‌పి

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ఇంజనీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర తెలిపారు. శనివారం పుంగనూరు రోడ్డులోని వలసపల్లె వద్ద ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో యాంటి ర్యాగింగ్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటి ర్యాగింగ్, సైబర్‌క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్‌పి మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక ఘాతక నేరమని విద్యార్థులు ఇలాంటి చర్యలు నుంచి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ర్యాగింగ్ నివారించడంలో ప్రతి ఒక్కరి భాధ్యత ఉండే విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయసాధన కోసం క్రమశిక్షణతో విద్యను అభ్యసించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. రూరల్ సిఐ కళా వెంకటరమణ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని వాటికి గురికాకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి అవాంచనీయ చర్యలకు వ్యతిరేకంగా నిలబడి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ హితానికి ఉపయోగించుకోవాలన్నారు. కళాశాలలో విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ రాముడు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన రీతిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ వివిఎస్.భాస్కర్, యాంటి ర్యాగింగ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రోషిణి, అరుణ్‌కుమార్‌రెడ్డి, విభాగాదిపతులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో ఆర్టీసిని అభివృద్ధిలో నడిపిద్దాం

### డిపోల ఈయూ గౌరవ అధ్యక్షులు నాగూర్‌వల్లి

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

సమిష్టి కృషితో ఏపిఎస్‌ఆర్టీసిని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఆర్టీసి వన్, టూ డిపోల ఈయూ గౌరవ అధ్యక్షులు నాగూర్‌వల్లి పిలుపునిచ్చారు. శనివారం యూనియన్ కార్యాలయం నందు వన్, టూ డిపోల కార్యకర్తల జిల్లా అధ్యక్షులు ఎస్ఎ.బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ బస్టాండు ఆవరణంలో పూర్తిస్థాయిలో సిసిరోడ్లు నిర్మించడం, అధునాతన సౌకర్యాలతో మరుగుదొడ్లు, మహిళా ఉద్యోగులకు విశ్రాంతి గదులు నిర్మించడం, డిపోలోని ఉద్యోగులకు టాయిలెట్స్ నిర్మించడం, ప్లాస్టిక్ రహిత బస్టాండుకు కృషి చేయడం, అక్రమ బదిలీలు రద్దు చేయడం తదితర అంశాలపై చర్చించి తీర్మానించడం జరిగిందన్నారు. రెండు డిపోల్లో నెలకొన్న సమస్యలను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డిపోల్లో పచ్చదనాన్ని పెంపుకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. రెండు డిపోల పరిధిలో డ్రైవర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని తాత్కాలికంగా భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రీజనల్ కమిటీ నాయకులు కె.ప్రకాష్, విఎస్.అలీ, రెండు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు మధు, ఎస్‌కె.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులతో గౌరవ అధ్యక్షులు

## విద్యుత్ భారాన్ని ఆపాలి

### ఏఐటియుసి సాంబశివ

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :




ప్రజలపై మరో 12, 771కోట్లు విద్యుత్ భారాన్ని ఆపాలని విద్యుత్ చార్జీలు పెంపుదలకు వ్యతిరేకంగా ఈ నెల 5న జిల్లా వ్యాప్తంగా చేపట్టే ఆందోళనలు విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శనివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే ట్రూ ఆప్ పేరుతో కోట్లాది భారాన్ని ఆపాలని తెలిపారు. 36నెలల నుంచి సంబంధఙంచి రూ.3 వేలు కోట్లు ట్రూఆఫ్ వసూలు చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.15,485కోట్లు సర్దుబాటు చార్జీల భారం మోపరని పేర్కొన్నారు. స్మార్ట్‌మీటర్లతో అదనపు భారాలు సిద్ధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం వేసిన విధంగా విద్యుత్ భారాలు వేయబోయని కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టుల పేర్కొన్నా అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమల, చలపతినాయుడు, భాస్కర్, రాధా తతదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పీలేరు ఆగస్టు 2 ప్రభాతవార్త:

అక్రమ లిక్కర్ కేసులో అరెస్ట్ అయి రాజమండ్రి జైల్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డి విడుదల కావాలని శనివారం స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం, జీవీ నగర్లో శ్రీ పద్మావతి ఆండాల్ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాజకీయంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కొనలేకనే అక్రమ కేసులు పెట్టి ఎంపీ మిథున్ రెడ్డిని వేధిస్తున్నారని తెలిపారు. ఈ కేసు లో కడిగిన ముత్యం వలే బయటపడుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు చక్రధర్. లోకనాథరెడ్డి, ప్రసాద్ రెడ్డి. భువనేశ్వర్ రెడ్డి. గంగిరెడ్డి, అమరనాథనాయుడు. అశోకానాయుడు, గోవర్ధన్ రెడ్డి, వెంకటప్పనాయుడు. రామస్వామిరెడ్డి, వినాయకం, సురేంద్రరెడ్డి, సి.కె. వెంకటేష్, సహదేవరెడ్డి, చిన్నబాబు, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ చెక్ పెడుతున్న బిటెక్

పులివెందుల,ఆగస్ట్ 2, ప్రభాత వార్త:



వైఎస్ కుటుంబ కంచు కోట అయిన పులివెందుల లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి బీటెక్ రవి చెక్ పెడుతున్నాడు. రోజుకొకరు వైసీపీ నాయకులు టిడిపిలోకి జారుకుంటున్నారు. మొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో పులివెందుల మండల మాజీ ఉపాధ్యక్షుడు పుష్ప నాథ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భర్త శేషులు టిడిపి తీర్థం పుచ్చుకోగా శనివారం బీటెక్ రవి సమక్షంలో మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి టిడిపిలో చేరారు. దీనితో పులివెందుల రాజకీయం వేడెక్కుతోంది. టీడీపీ గెలుపే లక్ష్యంగా బీటెక్ రవి ముందుకు వెళ్తున్నారు.రెండు మూడు రోజులలో మరికొందరు వైసీపీ మండల నాయకులు టిడిపిలో చేరే అవకాశం ఉంది. ముఖ్యంగా జడ్పిటిసి ఉప ఎన్నిక జరిగే గ్రామాలలోనీ వైసీపీ నేతలు టిడిపి వైపు చూసేలా బీటెక్ పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా భారీగా వైసీపీ నుంచి టిడిపిలోకి చేర్చుకుంటుంది. వైసిపి ముఖ్య నేతలను చేర్చుకునేందుకు వ్యూహాలు పన్నుతున్నారు.పులివెందులలో జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపొందినందుకు బిజెపికి చెందిన ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్ నాయుడు రంగంలోనికి దిగారు. జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపొంది వైయస్ జగన్ భారీ షాక్ ఇవ్వడానికి కూటమి నాయకులు అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా పులివెందుల రాజకీయం ఈటెక్కిందని చెప్పవచ్చు. కూటమిచ్చేస్తున్న వ్యూహాలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా వ్యూహరచన చేస్తారో ఆసక్తికరంగా మారింది.

## లే అవుట్ స్థలాల క్రమబద్ధీకరణ పై ఆదేశాలు జారీ

బద్వేలు అర్బన్, ఆగస్టు 2, ప్రభాతవార్త



బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లే అవుట్ క్రమబద్ధీకరణ పై మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గతంలో ఈ స్థలాల అవగాహనపై సమావేశం ఉంటుందని తెలిసిన తెలిపిన విషయం విధితమే. ఇందులో భాగంగా నిర్వహించిన సమావేశంలో లే ఆ స్థలాలల క్రమబద్ధీకరణపై స్థల యజమానులకు ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. అలాగే లే అవుట్ రెగ్యులరైజేషన్ పథకం ని మాల మేరకు జూన్30, 2025కు ముందు అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు గాని, వ్యక్తిగత ప్లా యజమానులు ఎవరైనా జూలై 26వ తేదినుంచి 90 రోజులలోపు ఎస్ ఆర్ఎస్ వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. సద స్థలం క్రమబద్ధీకరణ కొరకు ప్రస్తుత రిజిస్ట్రేషన్ ప్రకారం 14 శాతం ఓపెన్ స్పేస్ చార్జీల నందు 50 శాతం రాయితీతో అనగా శాతం ప్రస్తుత మార్కెట్ విలు మరియు లే అవుట్ రెగ్యులైజేషన్ చార్జీలు చెల్లించాలన్నారు.దరఖాస్తు చేసుకున్న 90 రోజులలో చెల్లించినట్లయితే 5 శాతం రెగ్యులైజేషన్ ఛార్జీల నందు రాయితీ ఉంటుందని, తదితర సూచనలు ఇచ్చారు.

## ఇంటికి యాజమాన్య హక్కు ప్రభుత్వం ఇస్తుంది

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ స్వామిత్వ కింద సెలెక్ట్ అయినందున గ్రామపంచాయతీ కి సంబంధించిన గ్రామసభ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేయ బడిన సదరు గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ఇంటికి సంబంధించిన కొలతలు అధునాతన సాంకేతికతతో తీసుకుని ఇంటికి యాజమాన్య హక్కు ప్రభుత్వం వారు ఇస్తారని తెలియజేశారు. అందరూ దీనికి సహకరించాలని సచివాలయ సిబ్బంది వారికి , గ్రామ ప్రజలను కోరారు. సమావేశంలో గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల గ్రామ పంచాయతీలోని తురకకోట వీధిలో మధ్యలో ఉన్న పైప్ లైన్ లీకేజీని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓబులేసులు శనివారం స్వయంగా పర్యవేక్షించి మర మ్మత్తు చేయించారు.

## వైఎస్సార్సీపీ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా మధుసూదన్ రెడ్డి

పీలేరు ఆగస్టు 02 ప్రభాతవార్త :

వైఎస్సార్సీపీ సోషల్ మీడియా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మేకల మధుసూదన్ రెడ్డిని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. పెద్దగొట్టిగల్లుకు చెందిన మేకల మధుసూదన్ రెడ్డి వైఎస్సార్సీపీ అభివృద్ధికి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకుని పార్టీ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానం



రామాపురం ఆగస్టు 02 ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రుపాలు అమృతంతో సమానం అని మాతా శిశు సంక్షేమ శాఖ లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్ట్అధికారి జహీరాబి పేర్కొన్నారు మండలంలోని చిట్లూరు సెక్టార్ పక్కిరపల్లె అంగన్వాడి కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపు తల్లి నుండి మురుపాలు పట్టించడం వల్ల శిశువు వ్యాధి నిరోధక శక్తి పుష్కలంగా వస్తుంది అన్నారు మురుపాలలో కొలస్ట్రాలు ఎక్కువ శాతం ఉంటుందన్నారు తల్లి శిశువుకు మురుపాలు పట్టించడం వల్ల పేగు బంధం ఏర్పడుతుందన్నారు. తల్లి ఆరోగ్యంగాను ఉంటుందన్నారు ముర్రుపాలు పట్టించడం వల్ల తల్లి రొమ్ము క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునారు తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుజాత అరుణ కుమారి ఏఎన్ఎం ఉమా దేవి అంగన్వాడీ వర్కర్స్ వి శైలజ ఈషారాణి ప్రభావతి నాగేశ్వరి నిర్మల జ్యోతి ఆశ వర్కర్ ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## పోలీసుకు ఎంపికైన మండల వాసి

రామాపురం ఆగస్టు 02 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన పోలీసు సెలక్షన్లో ఎంపికైన మండలంలోని గోపగుడిపల్లె కస్బా చెందిన కావలి అశ్విని పోలీసు ఉద్యోగానికి ఎన్నికైనట్లు బంధువులు తెలిపారు పోలీసు సెలక్షన్లు జరిగిన పరీక్షల్లో అశ్విని బిసి ( డి ) వర్గానికి చెందిన ఈమె 134 మార్కులు సాధించి పోలీస్ సెలక్ట్ కావడం ఆనందంగా ఉందని తెలిపారు.

## పల్లేటి భాస్కర్ రెడ్డిని పరామర్శించిన తులసి రెడ్డి

తొండూరు ఆగస్టు 2 ప్రభాతవార్త:



మండలం కృష్ణంగారిపల్లెకు చెందిన పల్లేటి విజయ భాస్కర్ రెడ్డి ఇటీవలేనే శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. భాస్కర్ రెడ్డి రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డికి శిష్యుడు.శనివారం తులసి రెడ్డి భాస్కర్ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. తులసిరెడ్డితో బాటు కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, వినయ్ పరామర్శించారు.

## హంద్రీనీవా జలాలతో భూములు సస్యశ్యామలం

తంబళ్లపల్లె ఆగస్టు 2 ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు హంద్రీనీవా జలాలతో ఈ ప్రాంత రైతుల భూములు సస్యశ్యామలం కావడం ఖాయమని తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం గుండ్లపల్లి ఆర్బికే ఆవరణంలో అన్నదాత సుఖీభవ సీఎం కిసాన్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జేసీఆర్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందని మా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొని నేడు అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతు ఖాతాలో ఏడువేలు జమ చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో 44 867 మంది రైతులకు రూ31.40 కోట్లు తంబళ్లపల్లె మండలానికి 8273 మంది రైతులకు రూ 5.79 కోట్లు యమ అయినట్లు చెప్పారు. తంబళ్లపల్లె అబ్జర్వర్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వమని నేడు సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం తో పాటు రైతుల ప్రకృతి వ్యవసాయం కోసం డ్రోన్ ప్రయోగంతో రైతులకు సహకరిస్తున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె పరిశీలకులు సోమశేఖర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ తోబాటు ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మాట్లాడుతూ గత వైకాపా రైతులకు కేవలం 13వేలు ఇస్తే కూటమి పాలనలో రైతులకు 20వేలు ఇచ్చి రైతు ప్రభుత్వంగా నిలిచినట్లు చెప్పారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందజేసిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు పంట సాగులకు ఉపయోగించుకోవాలని ఎక్కడైనా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాని రైతులు వ్యవసాయాధికారులు, మన మిత్రలను సంప్రదించాలన్నారు.వచ్చే మాసంలో కౌలు రైతులకు సైతం రూ 10 వేల చొప్పున పంపిణీ జరుగుతుందన్నారు. అనంతరం నాయకులు రూ 31.40 కోట్ల చెక్కును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రమణ కుమార్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో థామస్ రాజా, ఏపీఎం గంగాధర్, ఏ ఈ ఓ సురేష్, మండల అబ్జర్వర్ రెడ్డప్ప,పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, రాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, పార్లమెంట్ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ,గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డప్ప నాయుడు, మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ నాయుడు, రాజపేట తెలుగు యువత కార్యదర్శి మధు, పెద్ద వీరభద్ర, రామచంద్ర, జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, సిద్ధమల్ రెడ్డి మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞానామృత ధార స్కీం సర్టిఫికెట్లు అందజేత

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమాచార్య పిజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ రాజంపేట నందు జూలై 21 నుండి ఆగస్టు 2 వరకు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు సీజీర్ జ్ఞానామృతధార స్కీం ద్వారా అడ్వాన్స్డ్ ఏఐ ప్రోగ్రామ్మింగ్ టూల్స్ అనే సర్టిఫికేటర్ కోర్సు ను పూర్తి చేసిన విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. అన్నమాచార్య పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా. డిజె సమతా నాయుడు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, సర్టిఫికెట్ను అందించారు. ఈ కోర్స్ ద్వారా ఏఐ రంగంలోని ఆధునిక పరిజ్ఞానం, మెళుకువలు గుర్చి నేర్చుకున్నామని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కోర్సు నందు బెస్ట్ పెర్ఫాన్స్ అవార్డ్ భాగంగా రాజంపేట ప్రభుత్వ డిగ్రీ విద్యర్థి షేక్ అస్మాత్ ప్రథమ బహుమతిని, వైష్ణవి డిగ్రీ కళాశాల విద్యర్థిని షేక్ ఆశీయ, యమ్.వెంకట సుధీర్ తృతీయ బహుమతిని అందుకున్నారు. అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా. చొప్పా గంగిరెడ్డి, వైస్ ఛాన్సలర్ డా. ఈ. సాయి బాబా రెడ్డి, రిజిస్టర్ డా. యన్.మల్లికార్జున రావు, ఏఈటీ వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, యమ్బిఏ డిపార్ట్మెంట్ విభాగధిపతి డా. టి. నవనీత, ఏంసీఏ డిపార్ట్మెంట్ విభాగధిపతి డా. సి.మధన కుమార్ రెడ్డి, ప్రోగ్రాం ట్రైనర్ బి. సుజిత్ కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డా. సి. శివ కృష్ణయ్య,ఎస్. పార్థ సారథి తదితరులు ఈ కార్యక్రమం పై హర్షం వ్యక్తం చేసి భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చెయ్యాలి అని ప్రోత్సహించారు.



## జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయ్యాలి

ఎడ్యుకేషన్ ఆగస్టు 2 ప్రభాతవార్త :




అధిక ఫీజులు వసూలు చేస్తున్నా జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చెయ్యాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్.ఐ.ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఒరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ఖాజీపేట మండల పరిధిలో రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, కడప నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న జూనియర్ కళాశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ నిబంధనలు, ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను ధిక్కరిస్తూ ఐఐటీ నీట్, కోచింగ్లు ఇస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి, విద్యార్థులకు ర్యాంకులు వస్తాయని ఆశ చూపి వారి దగ్గర నుండి వివిధ రకాల ఫీజులు పేరుతో సుమారు 250000 వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, కావున జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించి గుర్తింపు రద్దు చెయ్యాలని లేని పక్షంలో ఆందోళనలకు ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ నగర కార్తిక్,లూత్, కిరణ్, దర్శినిక్, ధనుంజయ, సాయి శ్రీనివాస్, ప్రదీప్, హర్ష సంజీవ్, గణేష్, బాలనరసింహ, పాల్గొన్నారు.

## విద్యా స్వేచ్ఛను హరించే విద్యాశాఖ జీవోను రద్దు చేయాలి

ఎడ్యుకేషన్ ఆగస్టు 2 ప్రభాతవార్త:

విద్యాశాఖ అధికారులు విడుదల చేసినటువంటి నూతన జీవో ఉత్తర్వులు పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను. ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయి. ఈ యొక్క జీవనం వెనుకకు తీసుకోవాలని వారన్నారు. Aif DS CP సిపి నాగేంద్ర డిమాండ్ చేశారు ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని దీని ద్వారా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కే ప్రయత్నమేనని అర్థం అవుతుంది. ఇటువంటి వైఖరి సరైనది కాదు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారు. వారి పాత్రను గుర్తిచేసారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్తున్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేందేమిటి. ఎంఎల్ఎలు వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయి కదా అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టింది. వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించే విధంగా ఉన్న ఈ జీవోను వెంటనే వెనుకకు తీసుకోవాలని లేనియెడల AIFDS విద్యార్థి సంఘాలుగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## పేదల కళ్ళల్లో చిరునవ్వే లక్ష్యం : పురం రామ్మూర్తి



వితంతు మహిళలకు పింఛన్ అందజేస్తున్న దృశ్యం

పీలేరు ఆగస్టు 2 ప్రభాతవార్త:

మండలంలో ప్రతి పేద కుటుంబంలో చిరునవ్వులు చిందించా లన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు పురం రామ్మూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు పీలేరు పట్టణంలోని బండ్ల వంక రెండవ సచివాలయం పరిధిలో కొత్తగా 14 మంది వితంతువులు పింఛన్ పథకం కింద దరఖాస్తు చేసుకోవడంతో సాంకేతిక సమస్య ఉన్నందున 2వ తేదీ శనివారం వారికి పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు పురం రామ్మూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు పెద్దకొడుకుగా అందరిని ఆదుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జి కృష్ణయ్య, హనీఫ్, ఖాదర్, రెడ్డి ముని, బాబ్జాన్, మల్లికార్జున, విజయ్, హరి, మునిరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

పీలేరు, ఆగస్టు 02 ప్రభాతవార్త:



పాఠశాలల్లోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను మరియు తల్లిదండ్రులను తప్ప, మిగతా ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, ఈ నిర్ణయం ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉందని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలపై, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బయటికి రాకుండా విద్యార్థుల నోరునొక్కే ప్రయత్నమే ఇదని తెలిపారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్య వ్యాపారాన్ని అక్కడ జరిగే అనేక అన్యాయాలను విద్యార్థి సంఘాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యల కోసమే నిత్యం పోరాడి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే విద్యార్థి సంఘాల పై ఇలాంటి అక్షర ఆకాంక్షలు విధించడం తగదన్నారు. స్పందించి రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి , పాఠశాల విద్యాశాఖ స్పందించి ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి యువజన సంఘాలతో కలిసి పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.

## అన్నదాత సుఖీభవ పథకాని ప్రారంభించిన ఎమ్మెల్యే

పీలేరు ఆగస్టు 2 ప్రభాతవార్త ;

నియోజకవర్గంలో ని కలికిరిలో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ఏడాదికి 20వేల రూపాయలు చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తూ అన్నదాతకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని రైతు సంక్షేమమే కూటమి పార్టీ లక్ష్యమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కలికిరి పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రజా ప్రతి నిధులు, కూటమి నాయకులు, రైతులు అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు అందించిన పరికరాలను, ప్రకృతి వ్యవసాయం కింద రైతులు పండించిన పంటలు, పలు రకాల కూరగాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 2వేలు, "అన్నదాత సుఖీభవ" పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 5వేల రూపాయలు, మొదటి విడత 7వేల రూపాయలు రైతుల ఖాతాల్లోకి జమ చేయనుందని, రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సూచించారు. మండలాల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి. 1)పీలేరు మండలం 6201మందికి గాను 4.34 కోట్లు,2)జు పల్లి మండలం 8386 మందికి 5.87 కోట్లు,3) వాల్మీకిపురం మండలం 6507 మందికి 4.55 కోట్లు, 4)కలకడ మండలం 5787 మందికి 4.05కోట్లు,5) గుఱ్ఱం కొండ మండలం 6545మందికి 4.58 కోట్లు, 6)కలికిరి మండలం 5064 మందికి 3.54కోట్లు పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 38,490 మంది రైతులు గాను 26.93 కోట్లు రైతులకు లబ్ధి చేకూరనున్నట్లు ఆయన తెలిపారు. ఇది తొలి విడత మాత్రమేనని ఇంకా రెండు విడతల్లో 13వేలు పడనుందని ప్రతి రైతుకు ఏడాదికి 20, 000వేల రూపాయలు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ప్రభుత్వం అందజేయ నుందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు రైతులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో "అన్నదాత సుఖీభవ" పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



గాలివీడు, ఆగస్టు 2(ప్రభాతవార్త):

గాలివీడు మండలం చీమలచెరువుపల్లి పంచాయతీ యర్రదొడ్డిపల్లి గ్రామంలో రైతులను కలిసి మామిడి తోటలు పరిశీలించి కాయల కోత తర్వాత మామిడిలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి ఉద్యానవన అధికారి సింధూరి రైతులకు అవగాహన కల్పించారు. సంవత్సరంలో కేవలం ఒకసారి మాత్రమే పంటనిచ్చే మామిడిలో మంచి దిగుబడులు పొందాలంటే కాయలు కోసినప్పటి నుంచే తోటల్లో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందులో చెట్ల ఆకారం నిర్వహణ, తలమార్పిడి, పునరుద్ధరణ చర్యలు ముఖ్యమైనవన్నారు. ముదురు తోటల్లో కొమ్మలు బాగా పెరిగి కలిసి పోవడం వల్ల సూర్యరశ్మి సోకక చీడపీడల బెడద పెరిగి సస్యరక్షణ చర్యలు కష్టం కావడంతో పాటు దిగుబడులు నాణ్యత తగ్గుతాయన్నారు. కాయలు కోసిన తర్వాత 15 నుంచి 20 రోజులు చెట్టుకు విశ్రాంతి ఇవ్వాలన్నారు. జులై 15 నుండి ఆగస్టు 15 లోపల కత్తిరింపులు చేపట్టాలన్నారు. అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలు ఎండిన కొమ్మలు పూర్తిగా కత్తిరించి తొలగించాలన్నారు గుబురుగా పెరిగిన చెట్లలో సూర్యరశ్మి గాలిలోపలికి ప్రసరించేలా తలపైన కొమ్మలను కత్తిరించాలన్నారు. అవసరమైతే తూర్పు పడమర దిక్కులలో కూడా కొమ్మలను కత్తిరించి గుబురుగా లేకుండా సూర్యరశ్మి గాలిచెట్టు లోపలికి చేరేలా చేయాలన్నారు. అనంతరం పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన ఆలయాలు

గాలివీడు, ఆగస్టు 2(ప్రభాతవార్త):



శ్రావణ మాసం రెండవ శనివారం భక్తులతో మండలంలోని దేవాలలయాలు కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధి, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు రంగనాయకులు, గండిమడుగు ఉమామహేశ్వరవ స్వామి ఆలయం, గేటు రామాలయంలో వేదపండితులు నాగఫణికిశోర్శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామునే స్వామి వారి మూలవిరాట్మూర్తులకు ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు నిర్వహించగా, దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. పెద్దూరు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండి సాయంకాలం వరకు పెద్ద ఎత్తున భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

## తల్లిపాలు ముద్దు పోతపాలు వద్దు



పీలేరు ఆగస్టు 2 ప్రభావతవార్త :

తల్లిపాలు ముద్దు పోతపాలు వద్దు అనీ సిడిపిఓ భారతి మరియు డిప్యూటీ హెచ్ఈఓ మహమ్మద్ రఫీ అన్నారు. తల్లి పాలు శిశువుకు సంజీవని అనీ ప్రతీ తల్లీ శిశువుకు ప్రసవం ఐన అరగంటలోపే పాలు శిశువుకు పట్టించాలని డిప్యూటీ హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. వాయల్పాడు సి. డి. పి. ఓ భారతి తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేద్దాం అని సంయుక్తంగా తెలిపారు. ఆగష్టు నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు విశ్వ వ్యాప్తంగా ఈ ఉత్సావాలను వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు కలసి నిర్వహించడం జరుగుతుంది అన్నారు. మండలంలోని మర్రిపాడు సచివాలయంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచు తల్లిపాలకు ప్రత్యన్యాయం వేరే ఏమి లేదని, తల్లి పాలు స్వచ్ఛమైనవి, కల్తీ లేనివి, ఖర్చు లేనివి, శిశువుకు దేవుడు ఇచ్చిన వరమని, బలవర్ధకమైన ఆహారం శిశువుకు తల్లి పాలు మొదటి ఆరు నెలలు తప్పక ఇవ్వాలని అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ పర్యవేక్షకులు రాణి అంగన్వాడీ టీచర్స్, గర్భవతులు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

కెవిపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త :



పూజలు చేస్తున్న నాయకులు

మండలంలోని గర్నిమిట్ట ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసినందుకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు శనివారం గర్నిమిట్ట ఎల్లమ్మ తల్లి ఆలయంలో కేవీపల్లి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి 101టెంకా యలు కొట్టి ప్రార్థించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ లేని లిక్కర్ కేసులో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచడం అన్యాయమని అక్రమ మన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తువపల్లె సర్పంచ్ ఆనందరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుండ్లూరి జయరామచంద్రయ్య, జిల్లా యూత్ కార్యదర్శి ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు దిగవగల్ల శ్రీనివాసులరెడ్డి,కోర్టు సుబ్బారెడ్డి,ముసలి రవి చంద్రారెడ్డి, సికె ఎర్రంరెడ్డి, మహేష్రెడ్డి, దాబాబాబు, వెంకటేశ్వర్ రెడ్డి, గణపతి రెడ్డి, కొండారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మదిపట్ట కిరణ్, అమీర్ భాష,సుబ్బు పాల్గొన్నారు.

## శిశువుకు ముర్రుపాలు ఆరోగ్యకరం

పీలేరు ఆగస్టు 2 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

శిశువు పుట్టిన గంట లోపు తల్లి ఇచ్చే ముర్రు పాలు అన్ని అంటువ్యాధులను నుండి రక్షించే తొలి టీకా లాంటిదని, వీటి ప్రాముఖ్యత ప్రతి గర్భిణీ అవగాహన కలిగి ఉండాలని తలుపుల ప్రధాన వైద్యాధికారి గిరీష అన్నారు. ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా గర్భిణిలు పాలిచ్చు తల్లులకు తలుపుల అంగన్వాడీ సెంటర్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో శ్రీ గిరీష పాల్గొని ప్రసంగించారు. అధిక పోషకాలతో నిండిన ముర్రుపాలు, వ్యాధి నిరోధకతను,చురుకైన మెదస్సు ను, పెంచడమే కాకుండా న్యుమోనియా, డయేరియా లాంటి అంటువ్యాధుల నిర్మూలిస్తుం దని,తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాల దృశ్య, బిడ్డ పుట్టిన అర్ధ గంటలోపు వచ్చే ముర్రుపాలను తల్లి శిశువుకు పట్టాలని గర్భిణిలకు శ్రీ గిరీష తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య, సూపర్ వైజర్ ఉమ, ఏయన్ యం ఫామున్నిసా అంగన్వాడీ టీచర్స్, గర్భిణిలు, పాలిచ్చు తల్లులు, పాల్గొన్నారు.

## పవన పుత్రునికి ప్రత్యేక పూజలు

సిద్ధవటం ఆగస్టు 2 ప్రభాతవార్త

శ్రావణ శనివారం సందర్భంగా మండలంలోని, బాకరాపేట, కనుమలోపల్లి కమ్మ పాలెం గ్రామంలో వెలిసిన అంజన్నకు పూజలు నిర్వహించారు అందులో భాగంగా సిద్ధవటం, బద్వేల్ ప్రధాన రహదారి, కమ్మ పాలెం సమీపంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ రెండవ శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారి పిచ్చయ్య మాట్లాడుతూ స్వామివారికి ఆకుపూజ, అభిషేకం, అర్చన, పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించి కోరిన కోరికలు తీర్చే పవనపుత్రుడని ఆయన అన్నారు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామని, రాత్రికి ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ పూజారి పిచ్చన్న తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ మండల సమావేశం

పెనగలూరు ఆగస్టు 2 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆగస్టు 10వ తేదీన అన్నమయ్య జిల్లా పర్యటన కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. పెనగలూరు మండల అధ్యక్షుడు కోనేటి రెడ్డికృష్ణ రాయల్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వేకోడూరు అసెంబ్లీ కన్వీనర్ గద్దం చెంగల్ రాజు, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు పూలపత్తూరి రామ సుబ్బారెడ్డి రాష్ట్ర ఆర్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు రాష్ట్ర ఎస్సీ కార్యవర్గ సభ్యుడు ఈటమారుపురం సుబ్రహ్మణ్యం పెనగలూరు నుండి జిల్లా కార్యవర్గానికి ఎన్నికైన నూతన జిల్లా కార్యదర్శి పి నరేష్,మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం మల్లికార్జున ఈ సమావేశంలో సన్మానించడం జరిగింది ఓబులవారిపల్లి మండల అధ్యక్షుడు ముక్క రూపేష్ రెడ్డి పెనగలూరు మండల ప్రధాన కార్యదర్శులు పి మోహన్ యాదవ్, టి వెంకటరమణ మండల ఉపాధ్యక్షులు ఎస్ చంద్రమోహన్, కోడూరు పెంచల సాయి, కోనేటి శ్రీనివాసులు, చెవ్వు వెంకటరెడ్డి, దేవతోటి లక్ష్మీదేవి, మండల కార్యదర్శులు టీ హరిత, చాపల తిరుపాల్, షేక్ ఆరిఫ్ కాజా మొయినుద్దీన్, కమ్మయ్య గారి శివప్రసాద్ రాయల్, మండల కోశాధికారి ఇనుగోల నవీన్ కుమార్ రాయల్ భారతీయ జనతా పార్టీ పెనగలూరు మండల కమిటీ నూతనంగా జిల్లా కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ కార్యవర్గం నుంచి అందరు పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు పీవీను మాధవ్ అన్నమయ్య జిల్లా పర్యటన ర్యాలీ కోసం సమావేశం నిర్వహించడం జరిగింది

## మిట్స్లో ఏఐపై మూడు రోజులు శిక్షణ

కురబలకోట ఆగస్టు 2 ప్రభాతవార్త




కురబలకోట సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు ఏ.ఐ.సి.టి.ఈ వారి సహకారంతో గ్రామీణ సమాజాలు మరియు గ్రామాలకు సాధికారత కల్పించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క పరివర్తన పాత్ర" అనే అంశంపై మూడు రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బుల్లా రాజేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, శ్రీ సిటీ, తిరుపతి మరియు డాక్టర్ పి.సి. ప్రభు కుమార్, ప్రొఫెసర్ హెడ్, మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, పలమనేరు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ, గ్రామీణ భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను పరిష్కరించడంలో AI ఆధారిత ఆవిష్కరణలు కీలకమని, నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలు మరియు అభ్యాసకులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, కన్వీనర్ డాక్టర్ కిరణ్ కుమార్ మరియు తదితగారులు పాల్గొన్నారు.

## తల్లి పాలు బిడ్డకు రక్ష



వీరపునాయునిపల్లి,ఆగస్టు 02; ప్రభాతవార్త :

తల్లి పాలు బిడ్డకు రక్ష అని సూపర్ వైజర్ జయలక్ష్మీ అన్నారు. వీరపునాయునిపల్లి మండలంలోని నేల తిమ్మాయపల్లె అంగన్వాడి సెంటర్ నందు శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు సూపర్వైజర్ జి. జయలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలను తాపాలని ఆ విధంగా చేయడం వలన బిడ్డకు పోషకాలతో కూడిన పాలను ఇవ్వవచ్చునని తెలిపారు అంతేకాక ఈ విధంగా చేయడం వల్ల పుట్టిన బిడ్డ అనేక రకాల వ్యాధులు రాకోకుండా ఉంటాయని తెలిపారు అదేవిధంగా ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలన అందించాలని ఆయన సూచించారు సీసా పాలు తాపడం వలన పిల్లలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం భాగ్యమ్మ అంగన్వాడి టీచర్ శ్రీదేవి పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా

ముద్దనూరు.ఆగస్టు 02. ప్రభాతవార్త:

ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ సప్తగిరి ఎంటర్ప్రైజెస్ కంపెనీ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని జూనియర్ కళాశాల ఆవరణలో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వీర గోపాల్ రెడ్డి తెలిపారు. కడపలోని వైయస్సార్ ఈఎంసి కొప్పర్తి సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థలో సిపి ప్లస్, ఆల్ డిక్సాన్ సీసీ కెమెరాల తయారీ విభాగంలో పనిచేయుటకు పదవ తరగతి, డిగ్రీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్ విద్యార్థులు తమ అర్హత పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఈ సదవకాశాన్ని మండల నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని కోరారు. మరింత సమాచారం కొరకు క్రింది ఫోన్ నెంబర్లను 9347496510, 8340909643 సంప్రదించాలన్నారు.

## వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి



ఎర్రగుంట్ల ఆగస్టు 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలో మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అధిష్టానం తనను నియమించడం జరిగిందని మాడిశెట్టి శివ కుమార్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తనకు పార్టీలో ఈ పదవి ఇవ్వడం జరిగిందని మాడిశెట్టి శివ తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన బాధ్యతలకు పార్టీలో కష్టపడి పనిచేస్తూ న్యాయం చేస్తానని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లే దిశగా మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కృషి చేస్తానని చెప్పారు.

## ఎల్వోసి పత్రాన్ని బాధితులకు అందించిన మండిపల్లి

రామాపురం ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని చిట్లూరు పంచాయతి పాలన్న గారి పల్లి చెందిన వై. రామ చంద్రారెడ్డి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్స కొరకు ఎల్ఓసి పత్రాన్ని ఇప్పించమని మంత్రి ని కోరుకున్నారు .వారి సమస్యను విన్న రవాణా మరియు క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తక్షణం స్పందించి చికిత్సకు కావలసిన ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేశారు. ఈ పత్రాన్ని సదరు బాధితుడికి గ్రామ నాయకుల సమక్షంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎల్వోసి పత్రాన్ని బాధ్యతలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తాదులకు పలుచోట్ల అన్నదాన కార్యక్రమం





వేంపల్లి :ఆగష్టు 02 (ప్రభాతవార్త)

రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రంలో రెండవ శ్రావణ శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటలకు ఆంజనేయ స్వామి మూలవిరాట్‌కు పలు రకాల పాలు పండ్లు తో ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం దేవస్థానం సహాయ కమిషనర్ జె వెంకటసుబ్బయ్య, పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ, ఆధ్వర్యంలో గండి క్షేత్రానికి విచ్చేయు భక్తులకు ఆంజనేయ దర్శనం కోసం ప్రత్యేక ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమం లో భాగంగా ఆర్యవైశ్య అన్నదాన సత్రం, భూమానంద ఆశ్రమం వద్ద, రామాలయం వద్ద ,వీరన్న గట్టుపల్లె క్రాస్ కాసినాయన వద్ద ,శ్రీకృష్ణ ఆలయం దగ్గర అదే విధంగా రాయచోటి వైపు నుండి వచ్చే భక్తాదులకు దేవరగట్టుపల్లె దశరథ మహారాజు వద్ద సత్యసాయి జిల్లా ఎన్పి కుంట గ్రామానికి చెందిన బత్తల రామచంద్రయ్య, ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి అన్నదాన బృందం, కడప పట్టణానికి చెందిన మొల్లప్రభ ఎడిటర్ మల్లెల రామాంజులు శ్రావణమాసం సందర్భంగా భక్తుల సహాయ సహకారాలతో నాలుగు వారాలు ప్రతి శనివారం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే మొదటి శనివారం దిగ్విజయంగా పూర్తి కాగా, రెండవ శనివారం ఆగష్టు 2వ తేదీ, మూడవ శనివారం ఆగష్టు 9వ తేదీ, నాలుగో శనివారం ఆగష్టు 16వ తేదీ భక్తులకు అన్న ప్రసాదము వితరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన భక్తులకు శ్రీ గండి వీరాంజనేయ స్వామి వారు సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటాయన్నారు.ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగ పరుచుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు దాతలు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉలసయ్య ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చక్రాయిపేట ,ఆర్కే వ్యాలీ, వేంపల్లి ,వేముల, తదితర స్టేషన్ల నుంచి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. .అదేవిధంగా సురభి మరియు చక్రాయపేట వైద్య సిబ్బంది డాక్టర్ వాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది .గండి క్షేత్రానికి విచ్చే భక్తులకు త్రాగునీరు అన్నదాన కార్యక్రమం తదితర కార్యక్రమాలకు ఉత్సవ కమిటీతో పాటు సేవా సమితి సభ్యులు భక్తులకు దగ్గర ఉండి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఆంజనేయస్వామి దర్శన భాగ్యం కల్పించారు. ఏది ఏమైనప్పటికీ మొదటి శ్రావణ శనివారం జిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున భక్తులు ఆంజనేయస్వామి దర్శనం కోసం తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గండి దేవస్థాన చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రైతులకు ఓ వరం

### సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్‌పథకం రైతులకు ఓ వరంలాంటిదని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ తెలిపారు. శనివారం పట్టణంలోని జేసిఎం పంక్షన్‌హాలు నందు 2025-26 సంవత్సరానికి సంబంధించి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ మొదటి విడత పథకంపై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయసాగులో మేలురకమైన విత్తనాలు కొనుగోలు చేసి ఆధునిక పద్దతిలో వ్యవసాయం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో రూ.5వేలు, పిఎం కిసాన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రూ.2వేలు రెండు కలిపి రైతు ఖాతాల్లో రూ.7వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద మంజూరైన నిధులతో రైతులు వ్యవసాయ సాగును చేసుకోవాలన్నారు. మదనపల్లె తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, గౌడ కార్పొరేషన్ ఛైర్మెన్ గురుమూర్తి, సురేష్, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ జంగాల శివరామ్‌లు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ పేరుతో నిధులను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. రైతులందరూ ఖరీఫ్ సీజన్‌లో పంటలను సాగు చేసుకునేందుకు ఈ నిధులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏఓ నవీన్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ప్రకృతి వ్యవసాయానికి మారాలి : ఎమ్మెల్యే



జమ్మలమడుగు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మారాలని జమ్మలమడుగు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏడీ రామమోహన్‌రెడ్డి అధ్యక్షతన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డీపీఎం ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను ఎమ్మెల్యే, ఆర్డీవో, జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ప్రభుత్వ అధికారులు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కళ్లల్లో ఆనందం చూడడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం రైతుకు రూ.13500 ఇస్తే ఈ ప్రభుత్వం రూ.20వేలు రైతుకు ఇవ్వడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత రూ.7వేలు వేశామన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నేల ఆరోగ్యంతో పాటు మనిషి ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. అనంతరం డీపీఎం ప్రవీణ్‌కుమార్, ఆర్డీవో సాయిశ్రీలు మాట్లాడుతూ కకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయానికి అనేక రకాల ప్రోత్సాహాలు ఇస్తోందన్నారు. ఆ మేరకు రైతులు ప్రకృతి వ్యవసాయం వైపునకు మారాలని కోరారు. భూపేష్ సుబ్బరామిరెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ తుమ్మలూరు శ్రీనివాసులు, ఏడీ రామ్మోహన్‌రెడ్డిలు సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరగా నియోజకవర్గంలోని 35184 మంది రైతులకు రూ.24.11కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద విడుదల చేశారు. జమ్మలమడుగు మండలంలో 4554 మంది రైతులకు రూ.3.12 కోట్లు, కొండాపురంలో 5480 మందికి రూ.3.80కోట్లు, ముద్దనూరులో 5748 మందికి రూ.4కోట్లు, మైలవరంలో 6261 మందికి 4.21 కోట్లు, ఎపెద్దముడియంలో 7542 మందికి రూ.5.15 కోట్లు, ఎర్రగుంట్లలో 5597 మంది రైతులకు రూ.3.84 కోట్లు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల వ్యవసాయాధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అత్యాచార బాధితుల పేర్లను బహిర్గతపరిస్తే - పోలీసు శాఖపై ధిక్కార చర్య

### (మద్రాస్ హై కోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, ఆగష్టు 02 ప్రభాతవార్త :

అత్యాచార లేదా లైంగిక నేరాల వ్యాజ్యాలలో బాధితుల పేర్లు ఎఫ్ఐఆర్‌ల లో వెల్లడైతే పోలీసు శాఖపై స్వయంగా ధిక్కార చర్యలు తీసుకుంటామని తమిళనాడు డీజీపీ గ్రేటర్ చెన్నై పోలీసు కమీషనర్లను మద్రాసు హై కోర్టు హెచ్చరిస్తూ ఈ తీర్పును వెలువరించింది. కొన్ని నేరాల విషయములో చట్ట నిబంధనల మేరకు అదే విధంగా సుప్రీం కోర్టు ఆదేశానుసారం అత్యాచార బాధితురాలు లేదా బాలల గుర్తింపును వెల్లడించకూడదని ధర్యాప్తు అధికారులందరికీ ఆదేశాలు జారీ చేయాలని జస్టిస్ పి.వేల్ మురుగన్ డీజీపికి, కమీషనరుకు సూచించారు. "చట్టము గౌరవనీయ సుప్రీం కోర్టు నిర్దేశాల మేరకు కొన్ని సెక్షన్‌ల క్రింద నమోదు చేసే నేరాల్లో ముఖ్యంగా పిల్లలు, మహిళలపై జరిగే అత్యాచార లేదా లైంగిక నేరాలలో బాలలు లేదా బాధితురాలి గుర్తింపును ఏ రూపంలో కూడా వెల్లడించకూడదని, ఏదైనా ఉల్లంఘన జరిగితే అందుకు మొత్తం పోలీసు శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని కోర్టు స్వయంగా ధిక్కార విచారణ ప్రారంభించి కఠినమైన చర్యలు తీసుకుంటుందని ధర్యాప్తు అధికారులందరికీ పోలీసు డైరెక్టర్ జనరల్ గ్రేటర్ చెన్నై పోలీసు కమీషనర్ బలమైన సూచనలను ఇవ్వాలి" అని కోర్టు ఆదేశిస్తూ తమిళనాడు మహిళల వేధింపుల నిషేధ చట్టంలోని సెక్షన్-4 తో పాటు బిఎన్ఎస్ లోని సెక్షన్-64 క్రింద నేరాలు నమోదుచేసిన వ్యాజ్యములో నిందితుడిగా ఉన్న వ్యక్తి నిర్ణీత సమయంలోగా సదరు వ్యాజ్యములో ఛార్జిషీటు వేయాల్సిందిగా పోలీసులను ఆదేశించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారిస్తూ ధర్యాప్తు ఇప్పటికే పూర్తయిందని ఎగ్మోర్‌లోని మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో కూడా ఛార్జిషీటు దాఖలు చేసినట్లు ప్రభుత్వం తరుపున న్యాయవాది కోర్టుకు తెలియజేయగా అందుకు సంబంధించిన పత్రాలను పరిశీలించిన హై కోర్టు ఎఫ్ఐఆర్‌లలో బాధితుల పేర్లు వెల్లడించినట్లు గుర్తిస్తూ కోర్టు పై తెల్పిన వాఖ్యలు చేసింది. బాధితుల పేర్లను ఎఫ్ఐఆర్, ఇతర స్టేట్‌మెంట్లు లేదా రికార్డుల నుండి వెంటనే తొలగించాలని కోర్టు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసును ఆదేశించింది. ఛార్జిషీటు ఇప్పటికే దాఖలు చేయబడినందున కోర్టు పైన పేర్కొన్న ఆదేశాలతో సదరు పిటిషన్‌ను కొట్టివేస్తూ అత్యాచార బాధితుల పేర్లను బహిర్గతపరిస్తే పోలీసు శాఖపై ధిక్కార చర్య తప్పదని రూఢీపరుస్తూ ఈ తీర్పును వెలువరించింది. (సిఆర్ఎల్ ఓ.పి. నెం.17682/2025)

## కనీస మద్దతు ధర రూ 16000 గా నిర్ణయించాలి

చిట్వేలి, ఆగస్టు 2, ప్రభాతవార్త:



ప్రముఖ వాణిజ్య పంట అయిన బొప్పాయికి కనీస మద్దతు ధర రూ. 16 వేలుగా నిర్ణయించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో జరుగుతున్న బొప్పాయి రైతుల ఆందోళన ఫలితంగా ఆయన శనివారం చిట్వేల్ కి వచ్చారు. ముందుగా పలువురు రైతులతో సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బొప్పాయి మధ్య దళారీ వ్యవస్థ రైతుల పాలిట పెద్ద గండంగా మారిందన్నారు. ఆ వ్యవస్థ అరికట్టకుండా రైతులకు న్యాయం చేయడం కష్టమని చెప్పారు. కోడూరు ప్రాంతంలో జరుగుతున్న బొప్పాయి రైతుల ఆందోళన పై జిల్లా కలెక్టర్ స్పందించడం అభినందనీయమేనని, అయితే టన్ను 16వేల రూపాయల కంటే తక్కువ అయితే బొప్పాయి రైతులు సేద్యపు ఖర్చులు కూడా గిట్టకుండా నష్ట పోతారన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా నాయకులు, ఏపిఎండిసి జేఏసీ పోరాట కన్వీ నర్, ఆర్ వెంకటేష్,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, రామచంద్ర, సిఐటియు, జిల్లా కమిటీ సభ్యులు,నాగిపోగు పెంచలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చిట్వేలి మండల కన్వీనర్, ఆదినారాయణ,కో కన్వీనర్లు,శివకృష్ణ, విశ్వనాథరెడ్డి, రత్నం నాయుడు, సుజాతమ్మ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 2 ప్రభాత వార్త:

సర్వో దయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పట్టణంలోని అరవింద ఆశ్రమం వీధిలోని అంగన్వాడీ సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో"తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదని ఐదో వార్డ్ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తెలిపారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభ రాణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుందని తల్లిపాలలో యాంటీ బాడీస్ ఉండటంవల్ల రోగనిరోధక శక్తిని అందిస్తాయన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సరు, గర్భాశయం ముఖ ద్వారము, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు రావని ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇచ్చి ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవితంను బిడ్డకు అందించాలన్నారు. ఎస్. ఐ.ఆర్.డి.ఎస్ సొసైటీ అధ్యక్షులు, ఎంవి సుబ్బారెడ్డిమాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపుతల్లి పాలు (ముర్రుపాలు) తాపించి వారి బంగారు భవిష్యత్తు ను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.





## వైభవంగా రెండవ శ్రావణ శనివారం పూజలు

### శ్రీ నరసింహాస్వామిని దర్శించుకొన్న భక్తులు

మదనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారి నగర్‌లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో రెండవ శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. స్వస్థిశ్రీ విశ్వావసునామ సంవత్సర నశ్రావణ శుద్ద విదియ తొలి శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ అభయ లక్ష్మీ నరసింహాస్వామికి, అమ్మవారికి విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి, ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో శ్రావణ శనివారం పూజలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం, రాత్రి వేళల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొన్నారు. అదే విధంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో రెండవ శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. గోవర్ధనగిరి కొండపైన శ్రీక్రిష్ణ ఆలయంలో శ్రావణ శనివారం పూజలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

## మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం



వైద్య సిబ్బందితో జిల్లా టాస్కోఫ్క్స్ కమిటీ

పీలేరు ఆగస్టు 02 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా టాస్కోర్స్ కమిటీ వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, డీపీహెచ్ఎన్ఏవో శోభలత అన్నారు. శనివారం మండలంలోని రేగళ్ల పీహెచ్ సీ పరిధిలో దొడ్డిపల్లె విలేజ్ క్లినిక్ ను జిల్లా అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలు, గర్భవతుల నమోదు కార్యక్రమం వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శివరామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన మంచినీరు, పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ మునీశ్వర్, డాక్టర్ కె. రాధామాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాతకు చేయూత కూటమితోనే సాధ్యం

బద్వేలు, ఆగస్టు 2, ప్రభాతవార్త

గత ప్రభుత్వం కంటే అధిక స్థాయిలో రైతులకు పంట సాయం అందించి ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బద్వేల్ లోని ఎస్ బి వి ఆర్ కళాశాల నందు ఆయన వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ పథకం కింద కూటమి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తుందన్నారు. రాయితీపై వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీలో డ్రిప్పులు, డ్రోన్ స్లు మొదలైన వ్యవసాయ ప్రోత్సాహకాలతో అన్నం పెట్టే అన్నదాతకు చంద్రబాబు చేయూత అందిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ ఈ సాయం ఇలాగే కొనసాగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు



## ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యం



పులివెందుల, ఆగస్ట్ 2,ప్రభాత వార్త:

ప్రయాణికుల ప్రాణాలు ముఖ్యం కావున మత్తు జోలికి వెళ్లొద్దు అని ఆటో డ్రైవర్ లకు పులివెందుల ట్రాఫిక్ సీఐ హాజీవల్లి సూచించారు. స్థానిక సిఎస్ఐ చర్చి మైదానంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆటో డ్రైవర్‌లకు నిర్వహించిన మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహనా కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హాజీవల్లి మాట్లాడుతూ ఒక్క ఆటో డ్రైవర్ చేతిలో కొంతమంది ప్రయాణికుల ప్రాణాలు ఉన్నాయని, అలాగే ఇంటి వద్ద నీకోసం నీ కుటుంబం ఎదురు చూస్తూ ఉంటుందనే విషయం ప్రతి డ్రైవర్ కి అనుక్షణం మదిలో మెదులుతూ ఉండాలని అప్పుడే మత్తు జోలికి వెళ్లకుండా ఉండేందుకు అవకాశం ఉంది అని, అలాగే కొన్ని సమయాల్లో మానసిక, శారీరక ఒత్తిడి అనిపించినప్పుడు మత్తు పానీయల మార్గం ఎంచుకోవద్దు అని, ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కాలక్షేపంగా తగినంత విశ్రాంతి తీసుకోవాలి అని తద్వారా ఆరోగ్యంగా ఉండటం తో పాటు కుటుంబంలో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఇచ్చిన వారు అవడంతో పాటు ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యానికి చేర్చినవారవుతారన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు మాదక ద్రవ్యాలు మత్తు పానీయలు నిలయాలు అలాగే అనారోగ్యం బారిన పడేందుకు మార్గాలు అని జీవితాంతం ఎంతో కష్టపడి సంపాదించిన సంపాదన కొద్ది కాలంలోనే కోల్పోవడం జరుగుతుంది అలాగే సమాజంలో గౌరవాన్ని కోల్పోతారన్నారు. అనంతరం ప్రజలకు తెలియజేసేందుకు మత్తు వలన జరిగే అనర్థాలతో కూడిన పోస్టర్‌లు ఆటో లకు అతికించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్‌లు, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పత్నాక రూప శిల్పి పింగళి వెంకయ్యకు ఘన నివాళి



కడప ఆగస్టు 02 ప్రభాతవార్త :

జాతీయ పతాకా రూప శిల్పి పింగళి వెంకయ్యకు కే ఎల్ ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్ర పటానికి పూల హారం వేసి ఆయన గొప్ప తనాన్ని శ్లాఘించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రత్నమ్మ ఆయన మన తెలుగు వారు కావడం గర్వకారణం అన్నారు. ఆయనో గొప్ప దేశభక్తుడు అని అన్నారు. NSS ప్రోగ్రాం ఆఫీసర్ వి ఆర్ జాన్ దేవానంద్ మాట్లాడుతూ ఆయనకు దక్కాల్సిన గౌరవం దక్కలేదని,ఆయన స్వాతంత్ర సమరయోధుడు అని తెలిపారు. భారత జాతికి ఒక పతాకం లేకపోవడం ఆయనకు భాద కలిగించి, మనకంటూ ఒక పతాకం ఉండాలని తలంచి మువ్వన్నెల జెండాను రూప కల్పన చేశారు అని తెలియచేసారు.కొందరు విద్యార్థినులు ఆయన జీవిత విశేషాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల కళాశాల కరస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.చంద్ర ఓబుల్ రెడ్డి విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో, హెచ్ ఓ డీలు,స్టాఫ్, పాల్గొన్నారు.

## వెల్లాలా పుణ్యక్షేత్రంలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు



రాజుపాలెం, ఆగస్టు 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సంజీవరాయ స్వామి, భీమలింగేశ్వర స్వామి, పార్వతి దేవి అమ్మవారు శ్రావణమాసం శనివారం ప్రత్యేక అలంకరణలలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో వెంకట రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ జి.ఎల్. నారాయణరెడ్డి, సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీదేవి భూదేవి సమేత గ్రామోత్సవం ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. భక్తులు భజనలు, కీర్తనలు ఆలపిస్తూ స్వామివారి ఉత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రావణమాసం మరియు శనివారం కావడంతో ఇక్కడ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం. భక్తుల సౌకర్యార్థం పుణ్యక్షేత్రంలోని ఆలయాలలో ప్రత్యేక ఏర్పాట్లను గావించారు.

## తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో పారిశుద్ధ్య పనులు

రామసముద్రం ఆగస్ట్ 2 ప్రభాతవార్త

రామసముద్రం మండలం లోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ తిరుమల రెడ్డిపల్లె గ్రామంలో ఎంపిడిఓ గఫూర్ ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. వీధుల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసి కాలువలు చుట్టూ బ్లీచింగ్ పౌడర్ వేయడం జరిగింది . కాలువలలో పేరుకు పోయిన చెత్తను తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గఫూర్, కార్మికులు పాల్గొన్నారు.

## గెవితిమ్మరాయ స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం ఆగస్ట్ 2 ప్రభాతవార్త



మండలంలోని దిన్నిపల్లె గ్రామ సమీపంలోని మోరు కొండ లో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన గెవితిమ్మరాయ స్వామి ఆలయంలో రెండవ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్, అనిల్ స్వామి అర్చకులు బృందం వారిచే ఉదయమే స్వామివారికి వేదమంత్రాలతో ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి.స్వామి వారిని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరణ చేసి భక్తుల దర్శనార్థం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా క్యూపద్ధతిని గెవన్న ఆలయ చైర్మన్ రఘుపతి, ఫిల్మ్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామపెద్దలు ప్రజలు సహకారంతో ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు వైసీపీ స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ కనగాని గెవన్న సర్పంచ్ రుక్మిణమ్మ అన్న దానం నిర్వహించారు. ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఆర్మీకి ఎంపికైన మేధా విద్యార్థి

మైదుకూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:

ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థి బోగా అశోక్ మేధా డిఫెన్స్ అకాడమీలో ఆర్మీ ట్రైనింగ్ తీసుకుంటున్న భోగ అశోక్ కుమార్ ఆగస్టు ఒకటవ తేదీన తమిళనాడులోని ఊటీలో జరిగిన స్పోర్ట్స్ కోట ఆర్మీ ఎంపికలకు హాజరై ఫిజికల్ టెస్ట్ లో ఉత్తమ ర్యాంకు సాధించి ఆర్మీ క్లర్క్ ఉద్యోగానికి ఎంపికయ్యారు .రాబోయే సెప్టెంబర్ నెలలో ఎం ఆర్ సి రెజిమెంట్ లో ఆర్మీ ట్రైనింగ్ తీసుకోనున్నాడు. ఈ విజయం పట్ల మేధా విద్యా సంస్థల చైర్మన్ శ్రీ చెన్నం శెట్టి నరసింహులు మరియు వైస్ చైర్మన్ చెన్నం శెట్టి లక్ష్మీనరసింహ లోకేష్ మరియు ఆర్మీ ట్రైనర్ సోల్జర్ అనిల్ కుమార్ ప్రిన్సిపల్ విజయభాస్కర్ మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థిని విద్యార్థులు మరియు బోధనేతర సిబ్బంది ఈ విజయం పట్ల అశోక్ ను అభినందించి, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు ,శుభాకాంక్షలు తెలియజేశారు.



## 7071 మందికి అన్నదాత, పీఎం కిసాన్ నిధులు

దువ్వూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో 7071 మంది రైతులకు శనివారం అన్నదాత సుఖీభవ అలాగే కేంద్రం యొక్క పీఎం కిసాన్ నిధులు విడుదల అయినట్లు మండల వ్యవసాయ అధికారి అమరనాథ్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఒక్కొక్క రైతుకు రూ 5వేలు, అలాగే పీఎం కిసాన్ పథకం కింద 20వ విడత 2వేల రూపాయలు కలిపి మొత్తం 7వేలు వారి వారి ఖాతాల్లో జమ అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులు ఉత్తరప్రదేశ్ లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించగా, అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఒంగోలు జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు విడుదల చేశారన్నారు. ఇందుకు గాను దువ్వూరు మండలంలో 4కోట్ల 94 లక్షల 99వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అవుతుందని పేర్కొన్నారు. ఈ విషయంపై శనివారం రైతు సేవా కేంద్రలో రైతులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా సమర్పించారు.

## 5479రైతులకు రూ.38.4కోట్లు అన్నదాత సుఖీభవ

నిమ్మనపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలో 5479మంది రైతులకు రూ.38,04కోట్లు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో జమచేసినట్లు మండల వ్యవసాయఅధికారి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్నదాతలకు ఆసరాగా తొలివిడతగా అన్నదాతసుఖీభవ, పిఎం కిసాన్ కింద మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో శనివారం స్థానిక రైతు సేవా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన..

సుండుపల్లె, ఆగస్టు 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ సుండుపల్లి మరియు జడ్పీ హెచ్ స్కూల్ ఉర్దూ రాయవరం నందు 2 వ తేదీ శనివారం విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం ఉన్నటువంటి చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వాటి పనితీరు గురించి వివరించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి 2 రవీంద్ర నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో వివాహం చేయడం చట్టరీత్యా నేరమనియు, అలాగే ట్రాఫిక్ నిబంధనలు, బాలికల సంరక్షణ చట్టాలు, ఫోక్సో చట్టం, అదేవిధంగా లైంగిక నేరాల నుంచి చిన్నారులకు ఏ విధంగా రక్షణ కల్పించడం జరుగుతుందో వివరించాడు. అలాగే పిల్లలను ఉత్తమ పౌరులుగా తయారు చేయుటలో పాఠశాల విద్య అతి కీలకమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యతో పాటు నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత బోధనలో కల్పించాలని కోరారు. అలాగే బాలల హక్కుల సంరక్షణలో జువెనైనల్ చట్టం 2015 గురించి వివరించి బాలలు నేర ప్రవృత్తికి పాల్పడితే నేరాలు ఏ స్థాయిలో పెరుగుతున్నాయో వివరించారు. భ్రూణ హత్యల వల్ల దేశంలో క్షీణిస్తున్న లింగ నిష్పత్తిని వివరించి బాలికల సంఖ్యను పెంచుటలో సహాయపడే పి సి పి ఎన్ డి చట్టం1994 గురించి వివరించాడు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చక్రా బేగం నాగరాజు నాయక్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

